షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448


# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు   తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 199 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 17 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 199 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 17 june 2024 PAGES : 8 PRICE : 3/-







## 10 ఏళ్ల తరువాత కాంగ్రెస్‌కి ఆ అవకాశం

- జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో ప్రతిపక్షాలకు ప్రతిపక్ష నాయకుడిని ఎన్నుకునే అవకాశం రాలేదు
- మొదటి, రెండు, మూడో లోక్‌సభలో ఈ పదవి ఖాళీగా ఉండేది
- ప్రతిపక్ష నాయకుడి పదవి కేబినెట్ మంత్రితో సమానంగా ఉంటుంది
- కేంద్ర మంత్రితో సమానంగా జీతం, అలవెన్సులు, ఇతర సౌకర్యాలను పొందుతారు
- వసతి, డ్రైవర్‌తో కూడిన కారును అందిస్తారు
- ప్రతిపక్ష నాయకుడికి కూడా సిబ్బంది ఉంటారు





## ఢిల్లీలో నీటి సంక్షోభం

- జల్ బోర్డు వద్ద నిరసనలో ఉద్రిక్తత!
- జల్ బోర్డు కార్యాలయంపై బీజేపీ కార్యకర్తల దాడి
- ఢిల్లీలో తీవ్రస్థాయిలో నీటి ఎద్దడి
- జల్ బోర్డు వద్ద బీజేపీ కార్యకర్తల నిరసన
- ఖాళీ కుండలతో దాడి
- జల్ బోర్డు కార్యాయంలో కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసం

# రెండు విడతల్లో రైతు రుణమాఫీ

- రైతు రుణమాఫీపై ప్రభుత్వం కసరత్తు వేగవంతం
- విడదల వారీగా రుణమాఫీ అమలు పైన సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది
- ఒకటి రెండు రోజుల్లో నే అధికారికంగా నిర్ణయం వెలువడనుంది.
- జులై 15 నుంచి రూ.50వేల లోపు, ఆ తర్వాత రూ. 75వేలు, రూ.లక్ష.. ఇలా పెంచుతూ బ్యాంకులకు జమ చేసే విధానాన్ని పరిశీలిస్తోన్న సర్కారు
- రైతుల్లో 70 శాతం మందికి రూ. లక్ష లోపు రుణం ఉన్నట్లు అంచనా
- తొలి దశలో వీరికి మాఫీ చేసి మిగిలిన వారికి ఆగస్టు 15లోగా జమ చేయాలనే అంశంపైనా చర్చ
- ఇక అటు రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా పథకాలకు 2 నెలల్లో రూ. 30 వేల కోట్లు అవసరమని ప్రభుత్వ వర్గాల అంచనా



హైదరాబాద్

తెలంగాణలో రైతు రుణమాఫీపై ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది. ఆగస్టు 15 లోగా రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని రేవంత్ ప్రమాణం చేసారు. దీంతో, రుణమాఫీ అమలు మార్గదర్శకాల పైన అధికార యంత్రాంగం ఫోకస్ చేసింది. బ్యాంకర్లతోనూ చర్చలు కొనసాగుతున్నాయి. విడదల వారీగా రుణమాఫీ అమలు పైన సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఒకటి రెండు రోజుల్లో నే అధికారికంగా నిర్ణయం - మిగతా3లో

### కష్టపడి చదివే తమ పిల్లల

## ఆశలపై నీళ్లు చల్లింది

- పరీక్షా పే కాదు.. నీట్ ఎగ్జామ్‌లో అవకతకవలపై మోదీ స్పందించాలి..
- ఓవైపు బీహార్‌లో రూ.30 లక్షల చొప్పున నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారు
- ఇప్పటికే పదుల సంఖ్యలో అరెస్టులు జరుగుతున్నాయి
- ప్రతిసారి విద్యార్థులతో పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించే ప్రధాని.. కీలకమైన నీట్ పరీక్షపై మాత్రం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్

కష్టపడి చదివే తమ పిల్లలు డాక్టర్ కావాలని కలలు కన్న తల్లిదండ్రుల ఆశలపై గందరగోళంగా మారిన నీట్ పరీక్షా వ్యవహారం నీళ్లు చల్లిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఓవైపు బీహార్‌లో రూ.30 లక్షల చొప్పున నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారని, ఇప్పటికే పదుల సంఖ్యలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలొస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. ఆది నుంచి నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తోందని విమర్శించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన నీట్ ఎగ్జామ్‌పై ఇన్ని ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ మోదీ సర్కార్ ఇప్పటి - మిగతా3లో



## ఇదేనా గాంధీజీకి గాంధీ విగ్రహానికి మనమిచ్చే గౌరవం

షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూన్ 16

భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకురావడంలో మహోన్నత పాత్ర పోషించిన మహాత్మా గాంధీని ఈ దేశం ఎన్నటికీ మరువబోదు. అలాంటి మహాత్మా గాంధీ విగ్రహం చుట్టూ చెత్తాచెదారం తో నిండిపోయింది. వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ప్రపంచానికే శాంతి మార్గం చూపిన దిక్సూచి మహాత్మా గాంధీ అలాంటి మహాత్మా గాంధీ దిమ్మె కు వాల్ పోస్టర్లు అడ్వర్టైజింగ్ పెయింటింగ్ లు దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు చుట్టూ పరిసర ప్రాంతాల్లో పలువురు చెత్తా చెదారాన్ని తెచ్చి గాంధీ విగ్రహం దగ్గరే నింపుతున్నారు. దైవ స్వరూపుడిగా గాంధీని భావించి ఎన్నో వినతి పత్రాలను ఈ మహనీయునికి సమర్పించిన సందర్భాలు కోకొల్లలు అటువంటి గాంధీ విగ్రహం దగ్గర భూమి పగిలి పోయి నడిచే మార్గం గుంతల మయంగా తయారైంది. గతంలో ఈ ప్రాంత గాంధేయ వాదులు గగ్గోలు పెట్టినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గాంధీని గౌరవిద్దాం గాంధీ విగ్రహాన్ని కాపాడుకుందాం అంటూ పలు స్వచ్ఛంద సంస్థలు వేడుకుంటున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక గాంధేయ వాదులు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు షణ్ముఖ వెలుగు తెలుగు దినపత్రిక యాజమాన్యం కోరుకుంటున్నాయి

# కూరగాయలు

- భారీగా పెరిగిన కూరగాయల ధరలు..
- అల్లాడుతున్న సామాన్య ప్రజలు..
- ఏ వస్తువు టచ్ చేసినా భగ్గుమంటున్న ధరలతో ప్రజలకు చుక్కలు
- పప్పు నుంచి ఉప్పు వరకు, కరివేపాకు నుంచి కాకరకాయ వరకు చికెన్ నుంచి అల్లం, వెల్లుల్లి వరకు ఏది చూసినా అధిక ధరలు
- వేసవి దెబ్బతో పాటు దిగుబడి లేక పెరిగిన ధరలతో అల్లాడిపోతున్న అటు కొనుగోలుదారులు, ఇటు వ్యాపారస్తులు

హైదరాబాద్

పెరుగుతున్న నిత్యవసర ధరలతో సామాన్యులు అల్లాడిపోతున్నారు. ఏ వస్తువు టచ్ చేసినా భగ్గుమంటున్న ధరలతో ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయి. పప్పు నుంచి ఉప్పు వరకు, కరివేపాకు నుంచి కాకరకాయ వరకు చికెన్ నుంచి అల్లం, వెల్లుల్లి వరకు ఏది చూసినా అధిక ధరలు ఉన్నాయి. గత పది రోజులుగా పెరుగుతున్న ధరలతో మార్కెట్ ధరల బోర్డ్?లో రేట్లు సాధారణం కంటే రెట్టింపుకు చేరుకున్నాయి. వేసవి దెబ్బతో పాటు దిగుబడి లేక పెరిగిన ధరలతో అటు కొనుగోలుదారులు, ఇటు వ్యాపారస్తులు ఇద్దరు అల్లాడిపోతున్నారు. ఒకప్పుడు కూరగాయల కొనాలంటే వంద పెడితే సంచి నిండేది. కానీ ఇప్పుడు రూ.500 పెట్టినా రెండు రకాల కూరగాయలు, ఇద్దరు మనుషులకు సరిపోయేవి రావడం లేదు. ఇక కూరగాయలతో - మిగతా3లో





## కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1 నుంచి అమలు

- ఐపీసీ, సీఆర్‌పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లలో మార్పు
- తగిన సంప్రదింపుల ప్రక్రియ, లా కమిషన్ నివేదిక ఆధారంగా మూడు చట్టాల్లోనూ మార్పులు చేశాం
- ఈ చట్టాలకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లోనూ తగిన శిక్షణ ఇస్తాం
- ఇందుకు అవసరమైన శిక్షణను బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ అందిస్తుంది
- కేంద్ర న్యాయ శాఖ సహాయమంత్రి (స్వతంత్ర హోదా) అర్జున్ మేఘ్వాల్

వెలుగు

సోమవారం 17
జూన్ 2024

# 10 ఏళ్ల తరువాత కాంగ్రెస్‌కి ఆ అవకాశం



**ఢిల్లీ:** గడిచిన 10 ఏళ్లలో ఎన్డీఏ కూటమికి తిరుగులేని మెజారిటీ ఉండటంతో లోక్ సభలో ప్రతిపక్షాల బలం నామమాత్రంగానే ఉండింది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ 2014, 2019 ఎన్నికల్లో చతికిలపడి దిగువసభలో ప్రతిపక్ష నాయకుడి పాత్రకు దూరమైంది. ఈ మధ్యే జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆ పార్టీ 10 శాతం కంటే ఎక్కువగా లోక్ సభ సభ్యులను గెలిపించుకుంది. దీంతో 10 ఏళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీకి లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు ఉండనున్నాడు. 2014 నుంచి ఈ పదవి ఖాళీగా ఉండగా, ఈసారి కాంగ్రెస్‌కు సరిపడా సీట్లు వచ్చాయి. గత పదేళ్లలో కాంగ్రెస్ ఎంపీల సంఖ్య మొత్తం లోక్‌సభ సభ్యులలో 10 శాతం కంటే తక్కువగా ఉండింది. ప్రతిపక్ష స్థానం ఖాళీ కావడం ఇదే తొలిసారి కాదు. గతంలో కూడా దేశంలో ఎనిమిది సార్లు ఇలాగే జరిగింది.

**మొదటిసారి..**

మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో ప్రతిపక్షాలకు ప్రతిపక్ష నాయకుడిని ఎన్నుకునే అవకాశం రాలేదు. మొదటి, రెండు, మూడో లోక్‌సభలో ఈ పదవి ఖాళీగా ఉండేది. నాలుగో లోక్‌సభలో తొలిసారిగా రామ్ సుభాగ్ ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఐదు, ఏడు, ఎనిమిదో లోక్‌సభలో కూడా ఈ పదవి ఖాళీగా ఉంది. 2014 –16వ లోక్‌సభ ఎన్నికల్లోనూ, 2019లో జరిగిన 17వ లోక్‌సభలోనూ ప్రతిపక్షాలు ప్రతిపక్ష నాయకుడిని ఎన్నుకోలేకపోయాయి. 18వ లోక్‌సభలో తొలిసారిగా నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా ప్రతిపక్ష నేతను నియమించే అవకాశం విపక్షాలకు దక్కింది. లోక్‌సభలో మొత్తం ఎనిమిది సార్లు ప్రతిపక్ష నాయకుడి పదవి ఖాళీగా ఉంది.

**కాంగ్రెస్‌కు మంచి అవకాశం**

2024 లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 240 సీట్లు గెలుచుకుంది. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 292 లోక్‌సభ స్థానాలతో సంపూర్ణ మెజారిటీని పొందింది. కాంగ్రెస్ 99 స్థానాలను గెలుచుకుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 52 సీట్లు మాత్రమే సాధించగలిగింది. అయితే ఈసారి ప్రతిపక్ష నాయకుడిని ఎన్నుకునేంత సీట్లు రావడంతో కాంగ్రెస్ పార్టీ వర్గాలు సంతోషంగా ఉన్నాయి.

ప్రతిపక్ష నాయకుడి పదవి కేబినెట్ మంత్రితో సమానంగా ఉంటుంది.

కేంద్ర మంత్రితో సమానంగా జీతం, అలవెన్సులు, ఇతర సౌకర్యాలను పొందుతారు.

వసతి, డ్రైవర్‌తో కూడిన కారును అందిస్తారు.

ప్రతిపక్ష నాయకుడికి కూడా సిబ్బంది ఉంటారు.

ప్రతిపక్ష నాయకుడు పబ్లిక్ అకౌంట్స్, పబ్లిక్ అండర్‌టేకింగ్స్, ఎస్టిమేట్స్ వంటి ముఖ్యమైన కమిటీలలో సభ్యుడిగా ఉంటాడు. అనేక జాయింట్ పార్లమెంటరీ కమిటీలలో సభ్యుడిగానూ ఉంటాడు.

సీబీఐ, ఎన్‌హెచ్‌ఆర్సీ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ అధిపతులను నియమించే సెలక్షన్ కమిటీలలో ప్రతిపక్ష నాయకుడిని సభ్యుడిగా చేస్తారు.

పార్లమెంట్‌లో ప్రభుత్వ విధానాలను విమర్శించే స్వేచ్ఛ ప్రతిపక్ష నేతకు ఉంటుంది.

# ప్రయాణికుడికి చుక్కలు చూపించిన ఎయిర్ ఇండియా




బస్సు ప్రయాణం, రైలు ప్రయాణమన్న తర్వాత ఎప్పుడో అప్పుడు, ఎక్కడో అక్కడ, ఎవరో ఒక్కరికి అసౌకర్యం కలుగుతుంటుంది. రూ.10లు, రూ. 100లు చెల్లించి టికెట్ కొనుగోలు చేస్తారు. కాబట్టి ఆ యా ప్రయాణికులు సర్దుకు పోతుంటారు. కానీ అదే రూ.5 లక్షలు పెట్టి టికెట్ కొనుగోలు చేసి విమాన ప్రయాణం.. అదీకూడా బిజినెస్ క్లాస్ విమానంలో యాణికుడికి'పదనిసలు'తప్పలేదంటే.. అతడు ఎంత వేదనకు గురై ఉంటాడు. ఎయిర్ ఇండియా బిజినెస్ క్లాస్ విమానంలో తన ప్రయాణంలో కలిగిన చేదు అనుభవాన్ని బాధితుడు వినీత్ కే. తన ఎక్స్ ఖాతా వేదికగా పంచుకున్నాడు. తాజాగా దేశ రాజధాని న్యూఢిల్లీ నుంచి న్యూయార్క్ ఎయిర్ ఇండియా విమానం బయలుదేరింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ కంటే.. 25 నిమిషాల ఆలస్యంగా విమానం టేక్ ఆఫ్ అయింది. ఇక విమానంలో సీట్ శుభ్రంగా లేదు.. బాగా మాసి పోయి ఉంది. అలాగే సీట్లకు ఉండే కవర్లు సైతం అపరిశుభ్రంగా ఉన్నాయి. నిద్రకు ఉపక్రమించే క్రమంలో సీటు వెనక్కి నెట్టితే వెళ్ల లేదు. ఇక విమాన సిబ్బంది తనకు సరఫరా చేసిన ఆహారం సైతం చెత్తగా ఉంది. మరోవైపు విమానంలో టీవీ సైతం పని చేయకపోవడం మరో విశేషం. తన లగేజీకి ఉన్న ట్యాగ్ ఊడిపోయింది. అంతేకాదు తన సూట్ కేసు హ్యాండిల్ సైతం పగిలిపోయింది, లగేజీ జిప్ ఆచూకీ లేకుండా పోయింది. దీంతో సదరు విమాన ప్రయాణంలో తనకు కలిగిన కష్టాలకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా వివేక్ కే పంచుకున్నాడు. అయితే తాను తరచు న్యూయార్క్, లండన్, షికాగో ప్రయాణిస్తూ ఉంటానన్నారు. ఆ క్రమంలో ఎమిరెట్ సంస్థకు చెందిన విమానాల్లో ఎక్కువగా ప్రయాణం సాగిస్తూ ఉంటానని గుర్తు చేసుకున్నారు. అయితే తాజాగా ఎయిర్ ఇండియా బిజినెస్ క్లాస్ విమానంలో ప్రయాణం చేయాలనుకున్నానని తెలిపారు. అదీకూడా న్యూఢిల్లీ నుంచి న్యూయార్క్‌కు నేరుగా ఈ సర్వీస్ ఉండడంతో.. ఈ ఎయిర్ ఇండియా సర్వీస్‌ను ఎంచుకున్నట్లు చెప్పారు. ఇక నిన్న ఈ విమాన ప్రయాణం తనకో పీడకల అని వివేక్ కే. అభివర్ణించారు. ఇక వివేక్ కే. ఎక్స్ వేదికగా స్పందించిన ఘటనపై ఎయిర్ ఇండియా సంస్థ ఎక్స్ వేదికగా స్పందించింది. ఆ కొద్ది సేపటికే దానిని ఆ సంస్థ తన ఖాతా నుంచి తొలగించింది. మరోవైపు వివేక్ కే తన విమాన ప్రయాణంలో కలిగిన కష్టాలపై సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. న్యూఢిల్లీ నుంచి సింగపూర్ వెళ్లే క్రమంలో ఎయిర్ ఇండియా విమానంలో ఇదే తరహా అనుభవం గతంలో తనకు ఎదురైందని కామెంట్ చేశాడు.

# ఢిల్లీలో నీటి సంక్షోభం..




దేశ రాజధాని ఢిల్లీలో నీటి కొరతపై రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఓ వైపు నీటి సమస్యపై జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా.. సమస్యలపై బీజేపీ నిరసనలను తీవ్రతరం చేసింది. ఆదివారం ఛతర్‌పూర్ ఢిల్లీ జల్ బోర్డు కార్యాలయాన్ని బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. దీంతో జల్‌బోర్డు వద్ద నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. దేశ రాజధానిలో నీటి సంక్షోభంపై బీజేపీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బోర్డు వద్దకు ఆ పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చి నిరసన తెలిపారు. ఈ క్రమంలో కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో, ఢిల్లీలో నీటి సంక్షోభంపై బీజేపీ కార్యకర్తలు జల్ బోర్డు వద్ద ఖాళీ కుండలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆప్ ప్రభుత్వ తీరు పట్ల వారు మండిపడుతున్నారు.

జల్ బోర్డు వద్దకు బీజేపీ కార్యకర్తలు భారీగా తరలిరావడంతో ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. ఓ దశలో బీజేపీ కార్యకర్తలు జల్ బోర్డు కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. కుండలు విసరడంతో కార్యాలయంలోని కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసం అయ్యాయి. దీనిపై బీజేపీ నేత రమేశ్ బిధూరీ స్పందిస్తూ... ప్రజల్లో ఆగ్రహం నెలకొన్నప్పుడు వారు ఏమైనా చేస్తారని వ్యాఖ్యానించారు. జల్ బోర్డు ప్రభుత్వ ఆస్తి మాత్రమే కాదు... ప్రజల ఆస్తి కూడా... ప్రజా ఆస్తులను ధ్వంసం చేయొద్దు అని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బీజేపీ నిరసనలపై ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. వివిధ ప్రాంతాల్లో నీటి సరఫరా పైపులను ధ్వంసం చేసింది ఎవరు? ఎవరి కుట్ర ఇది? అంటూ బీజేపీపై మండిపడ్డారు. కుండలు విసరడంతో బోర్డులోని ఫర్నీచర్, కంప్యూటర్లు ధ్వంసమయ్యాయి. మరో వైపు ద్వారకలో నీటి వివాదంలో ముగ్గురు వ్యక్తులకు గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం.. ద్వారక జిల్లా పాంత్రంలో సాధారణ కుళాయి నీళాయి వద్ద నీరు పట్టుకునే విషయంలో వివాదం చోటు చేసుకోగా.. ముగ్గురికి గాయాలయ్యాయి. వారిని ఇందిరాగాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు రెండు కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో ఈశాన్య ఢిల్లీకి చెందిన బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ ఢిల్లీలో నీటి కొరతపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'మట్కా-ఫోడ్' నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నీటి ఎద్దడి నెలకొంటుందని.. మంత్రి అతిషి ఎవరిని మోసం చేస్తున్నారన్నారు. పైప్‌లైన్ మార్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 'వారంతా సోమరిపోతులు.. వారికి ఎలాంటి వ్యూహం లేదు. ఉద్దేశం లేదు. ఖజానాను దోచుకోవడమే వారికి కావాలి' అని బీజేపీ నేత రమేశ్ బిధూరి విమర్శించారు. ఇది అవినీతి ప్రభుత్వమని.. అవినీతి నుంచి తమను తాము రక్షించుకునేం దుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీ జల్ బోర్డులో ఎలాంటి ఆడిట్ జరుగలేదని.. రూ.70వేలకోట్ల నష్టంలో ఉందన్నారు. ఈ ప్రభుత్వం నుంచి విముక్తి పొందాలని డిమాండ్ చేశామన్నారు. ఛతర్‌పూర్‌లోని ఢిల్లీ జల్ బోర్డు కార్యాలయంలో జరిగిన విధ్వంసంపై ఆయన మాట్లాడుతూ.. ఇది సహజమేనని.. ప్రజలు కోపంగా ఉంటే.. ఏదైనా చేయగలరని.. ప్రజలను నియంత్రించిన కార్యకర్తలకు తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## కాలేశ్వరం త్రివేణి సంగమ నదిలో యువకుడు గల్లంతు



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి జూన్ 16** మహాదేవ పూర్ మండల కేంద్రమైన శ్రీ ముక్తేశ్వర కాలేశ్వర త్రివేణి సంగమం గోదావరి నదిలో వరంగల్ పట్టణానికి చెందిన గరికపాటి అఖిల్ 19 యువకుడు స్నానం చేసే క్రమంలో ఆకస్మాత్తుగా గల్లంతయ్యాడు సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ భవాని సేన్ అక్కడికి చేరుకొని బోట్ ల సహాయంతో జాలారులతో గాలింపు చర్యలు చేపట్టారు


## కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1 నుంచి అమలు...

### కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ వెల్లడి



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జూన్ 16** మూడు కొత్త క్రిమినల్ చట్టాలు 'భారతీయ న్యాయ్ సంహిత', 'భారతీయ సురక్షా సంహిత', 'భారతీయ సాక్ష్య అభినయం' ఈ ఏడాది జూలై 1 నుంచి అమల్లోకి రానున్నట్టు కేంద్ర న్యాయ శాఖ సహాయమంత్రి (స్వతంత్ర హెూదా) అర్జున్ మేఘ్వాల్ తెలిపారు. ఐపీసీ, సీఆర్‌పీసి ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ లలో మార్పు జరిగిందని తగిన సంప్రదింపుల ప్రక్రియ లా కమిషన్ నివేదిక ఆధారంగా మూడు చట్టాల్లో నూ మార్పులు చేశామని చెప్పారు. మూడు చట్టాలు కొత్త పేర్లతో అమల్లోకి వస్తాయని ఈ చట్టాలకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లోనూ తగిన శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇందుకు అవసరమైన శిక్షణను బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ అందిస్తుందని చెప్పారు. జ్యుడిషియల్ అకాడమీలు, నేషనల్ లా యూనివర్సిటీలకు సైతం శిక్షణ ఉంటుందని దేశంలో క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేందుకు ఈ మూడు కొత్త చట్టాలు కీలకమని మంత్రి మేఘ్వాల్ తెలిపారు. కాగా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత కింద నేరాల తీవ్రతను బట్టి పోలీసు కస్టడీని 15 రోజుల నుంచి 90 రోజులకు పొడిగించనున్నారు. భారతీయ న్యాయ సంహితలో 358 సెక్షన్లు (ఐపీసీ లో 511 సెక్షన్ లకు బదులుగా) ఉంటారు. బిల్లులో కొత్తగా 20 నేరాలను కూడా చేర్చారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహితలో 532 సెక్షన్లు (సీఆర్‌పీసీ లోని 484 సెక్షన్ల స్థానే) ఉంటాయి. 177 ప్రొవిజన్ లను బిల్లులో మార్పు చేశారు. 9 కొత్త సెక్షన్లు, 39 సబ్ సెక్షన్లు చేర్చారు. భారతీయ సాక్ష్య అభియాన్ లో 14 సెక్షన్ లను మార్చడం తొలగించడం జరిగింది. ఇందులో 170 ప్రొవిజన్ లు (ఒరిజనల్ ప్రొవిజన్ లు 167) ఉండగా 24 ప్రొవిజన్ లను మార్చారు. రెండు కొత్త ప్రొవిజన్ లు ఆరు సబ్ ప్రొవిజన్ లు చేర్చగా ఆరు ప్రొవిజన్ లను బిల్లు నుంచి తొలగించారు. ముఖ్యంగా మహిళలు పిల్లలపై జరుగుతున్న నేరాలకు వ్యతిరేకంగా కట్టుదిట్టమైన మార్పులను కొత్త చట్టాలలో తీసుకు వచ్చారు.

## ఎన్‌టీఏలో ప్రక్షాళన అవసరం



నీట్ పరీక్షల నిర్వహణలో అవకతవకలు నిర్ధారణ అయితే బాధ్యులైన ఎన్‌టీఏ అధికారులను ఉపేక్షించేది లేదని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. నీట్ పరీక్షల విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్, పరీక్షల నిర్వహణలో అధికారులు ఎవరైనా అవకతవకలకు పాల్పడినట్టు తేలితే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. సుప్రీంకోర్టు సూచనలకు అనుగుణంగా 1563 మంది అభ్యర్థులకు తిరిగి పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రెండు చోట్ల అక్రమాలు జరిగాయని గుర్తించామని, ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని తెలిపారు. ఎన్‌టీఏ ఉన్నతాధికారులు ఎవరైనా దోషులుగా తేలితే వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోకతప్పదని తేల్చిచెప్పారు. ఎన్‌టీఏలో ప్రక్షాళన అవసరమని, ఈ దిశగా చర్యలు చేపడతామని, తప్పులు చేసినవారు చర్యల నుంచి తప్పించుకోలేని విధంగా కార్యాచరణకు దిగుతామని వెల్లడించారు. నీట్ యూజీ 2024లో గ్రేస్ మార్కులు పొందిన విద్యార్థుల ముందు రెండు మార్గాలున్నాయని, ఈనెల 23న మళ్లీ పరీక్ష రాసి జూన్ 30 నాటికి నూతన స్కోర్ పొందడం లేదా గ్రేస్ మార్కులు లేకుండా గతంలో సాధించిన స్కోర్‌ను ఆమోదించాలని స్పష్టం చేశారు. ఇక నీట్ పరీక్షల ప్రశ్నాపత్రం లీకేజ్‌కు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవని మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు.

## కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ ఎలా అనుమతించారు : పృథ్వీరాజ్ చవాన్

ముంబై ఈవీఎం వివాదం పెను దుమారం రేపుతోంది. ఈ ఉదంతంపై మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ నేత పృథ్వీరాజ్ చవాన్ పలు సందేహాలు వ్యక్తం చేశారు. జూన్ 4న ముంబైలోని ఓ పోలింగ్ కేంద్రంలో లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ సమయంలో వివాదంపై జూన్ 14న పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని ఈ విషయంలో పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్‌ను ఎవరు అనుమతించారని, ఆ ఫోన్‌ను ఎందుకు వినియోగించారని ప్రశ్నించారు. ఓటీపీని జనరేట్ చేసి ఆ ఓటీపీతో ఈవీఎంలను తెరిచారని అన్నారు. ఇలాంటి ఎన్నో కొత్త విషయాలు వెలుగుచూస్తున్నాయని పేర్కొన్నారు. అసలు ఈ వ్యవహారంపై నమోదైన ఎఫ్ఐఆర్ కాపీని వెల్లడించడం లేదని, ఎఫ్ఐఆర్ విషయంలో గోప్యత పాటిస్తున్నారని మహారాష్ట్ర మాజీ సీఎం పేర్కొన్నారు. కాగా, ఈ వివాదంపై ముంబై సబర్బన్ రిటర్నింగ్ అధికారి వందన సూర్యవంశీ వివరణ ఇచ్చారు. ఈవీఎంను తెరిచేందుకు ఎలాంటి ఓటీపీ అవసరం లేదని స్పష్టం చేశారు. అత్యాధునిక సాంకేతిక ఫీచర్లతో ఈవీఎం తయారవుతుందని, అందులో కమ్యూనికేషన్ డివైజ్ ఉండదని చెప్పారు. ఈవీఎంల్లో సాంకేతికంగా ఎలాంటి లోటుపాట్లు ఉండవని, దీన్ని ఓపెన్ చేసేందుకు ఓటీపీ అవసరం లేదని ఆమె చెప్పుకొచ్చారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం

## కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన

# ఎవరినీ వదలను

- పక్క పార్టీ నేతలను పనుల పై తన వద్దకు తేవద్దు
- గ్రామాల్లో మన కార్యకర్తల పొలాలను ఆక్రమించిన వాటిని తిరిగి మన కార్యకర్తలకు అప్పగిస్తా
- నన్ను కలిసేందుకు వచ్చేటపుడు శాలువాలు, దండలు తేవద్దు
- ఆ డబ్బును సేవా కార్యక్రమాలకు ఉపయోగించండి
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కందుల



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 16)**

గడిచిన ఐదేళ్ళలో కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ఎవరినీ వదిలేది లేదని మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని పిచ్చిరెడ్డి తోట సమీపంలోని పొదిలి మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి వాటర్ ప్లాంట్‌లో నిర్వహించిన పొదిలి, కొనకనమిట్ల మండలాల నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మనసు విప్పి మాట్లాడారు. పక్క పార్టీలకు చెందిన నేతలను తన వద్దకు పనుల పై ఎవరూ తీసుకురావద్దని పార్టీ నేతలకు సూచించారు. తనను కలిసేందుకు వచ్చేటపుడు పూల దండలు, శాలువాలు తీసుకురావద్దని, వాటికి పెట్టే ఖర్చును సేవా కార్యక్రమాలకు ఉపయోగించాలని కోరారు. మన కార్యకర్తలను గడిచిన ఐదు సంవత్సరాలల్లో ఇబ్బంది పెట్టిన ఎవ్వరినీ వదలనని హామీ ఇచ్చారు. మన చేత పనిచేయించుకుని పక్కకు వెళ్లి మనల్ని తిట్టేవారిని గుర్తుంచుకోవాలన్నారు. గ్రామాల్లో మన కార్యకర్తల పొలాలను అక్రమంగా ఆక్రమించిన (తరువాయి 4లో...)

- మూడుసార్లు వరుసగా విజయకేతనం
- మంత్రి డోలా సౌండ్‌కు వైసీపీ నాయకుల చెవుల్లో తూట్లు
- మూడుసార్లు పోటీపడి చతికిలపడిన వైసీపీ
- పార్టీలో కోవర్టులను గ్రహించని వైసీపీ నాయకులు
- వరుసగా మూడుసార్లు ఓటమిపాలైన వైసీపీ ఉద్దండులు
- కొండపిలో ఇక వైసీపీకి గడ్డుకాలమే
- క్రమశిక్షణ, పట్టుదలే మంత్రి స్వామి విజయానికి సోపానమంటున్న రాజకీయ విశ్లేషకులు

# కొండపి గడ్డ... మంత్రి స్వామి అడ్డా



**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జూన్ 16)**

హే బిడ్డ..ఇది నా అడ్డా అని మంత్రి, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ డోలాబాల వీరాంజనేయ స్వామి తన సత్తా చాటుకుని ప్రతిపక్ష నాయకులు చుక్కులు చూపించి మూడోసారి హ్యాట్రిక్ విజయంతో విజయదరహాసం చేసారు.

**ముగ్గురు ఉద్దండులపై విజయం :** కొండపి నియోజకవర్గ నుంచి మూడుసార్లు వైసీపీ శాసనసభ అభ్యర్థులుగా పోటీ చేసి ఓటమి చవిచూడక తప్పలేదు. మొదటిగా జూపూడి ప్రభాకర్ రావు, రెండోసారి మాదాసి వెంకయ్య, మూడోసారి ఆదిమూలపు సురేష్ ఈ ముగ్గురు నేతలు కొండపి నియోజకవర్గం తరపున వైసీపీ పార్టీ శాసనసభ అభ్యర్థులుగా వరుసగా పోటీ చేశారు. ఒకరు మార్చి ఒకరు పోటీపడ్డారు. ఇంతవరకు బాగానే ఉంది. ఈ ముగ్గురు అభ్యర్థులను ఒకే ఒక్కడు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేసి నియోజకవర్గంలో తిరు గులేని విజయంగా చరిత్ర సృష్టించి ఢీ అంటే ఢీ అన్నట్లుగా డాక్టర్ ఎమ్మెల్యే స్వామి సై అని కొండపి గడ్డపై వైసిపి పార్టీ త్రిమూర్తులను ఓడించారు. రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగని రాజకీయ జీవితంలో కొండపి తెలుగుదేశం పార్టీ ప్రజానేతగా మంత్రి డాక్టర్ శ్రీ డోలాబాల వీరాంజనేయ స్వామి హ్యాట్రిక్ సాధించి నియోజకవర్గ ప్రజల హృదయాలను గెలుచుకున్నాడు.

**మంత్రివర్గంలో చోటు :** పట్టుదలతో వరుసగా మూడు పర్యాయాలు కొండపి గడ్డపై తిరుగులేని విజయం సాధించి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసిన

(తరువాయి 4లో...)

# పైసా వసూల్..!

- యర్రగొండపాలెం రిజిస్ట్రేషన్ల శాఖలో పైసలిస్తేనే పని
- పలువురు డాక్యుమెంట్ రైటర్లే దళారులు
- ఒక ఎకరా పొలం రిజిస్ట్రేషన్‌కు రూ.5 వేల వరకు అమ్యామ్యాలు
- ఆన్‌లైన్ విధానంలోనూ లొసుగులు
- పట్టించుకోని జిల్లా అధికారులు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌చార్జి, జూన్ 16)**

యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ వసూళ్ల దందా యథేచ్ఛగా సాగుతోంది. ప్రతి పనికి పైసలు ముట్టజెప్పాల్సిందే. అప్పుడే ఫైల్ కదులుతుంది. ఇందుకు కొందరు డాక్యుమెంట్ రైటర్లు దళారుల అవతారమెత్తారు. స్థలం రిజిస్ట్రేషన్లలో సెంటుకు ఇంతంటూ ధరను నిర్ణయించి, తతంగం నడుపుతున్నారు. ప్రభుత్వం పారదర్శకతకు నూతనంగా తీసుకు వచ్చిన ఆన్‌లైన్ విధానంలోనూ లొసుగులు అక్రమార్కులకు కలిసొస్తున్నాయి. గతంలో అధికారులకు ఫిర్యాదులు వెళ్లినా స్థానిక అధికారుల తీరులో మాత్రం మార్పు రావడం లేదు. అవసరాలను ఆసరాగా చేసుకుని, క్రయ, విక్రయదారుల జేబులను గుల్ల చేస్తున్నారు.

**కార్యాలయాల మాటునే డాక్యుమెంట్ రైటర్లు**

రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి. ఆయా కార్యాలయాల వద్ద డాక్యుమెంట్ రైటర్లు పెద్దఎత్తున దుకాణాలు తెరిచారు. వీరిలో చాలా మంది అధికారులు, క్రయ, విక్రయదారులకు దళారులుగా మారి, అక్రమ వసూళ్లకు తెరలేపారు. ఏకంగా కొందరు (తరువాయి 4లో...)

# రెండున్నరేళ్లలో రాజధాని అమరావతి పూర్తి చేస్తాం

- రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- వెలగపూడిలోని సచివాలయంలో మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారాయణ
- మంత్రి నారాయణను అభినందించిన టీడీపీ శ్రేణులు, రైతులు, జేఏసీ నేతలు





**(షణ్ముఖ వెలుగు బ్యూరో, నెల్లూరు, జూన్ 16)**

రాజధాని నిర్మాణంలో మొదటి దశను రానున్న రెండున్నర ఏళ్లలో పూర్తి చేస్తామని, పాత మాస్టర్ ప్లాన్ ప్రకారం అమరావతి నిర్మాణం జరుగుతుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఆదివారం అమరావతి వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖామంత్రిగా డాక్టర్ పొంగూరు నారాయణ బాధ్యతలు స్వీకరించారు. తొలుత సచివాలయానికి చేరుకున్న నారాయణకు అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు, జేఏసీ నేతలు పుష్పగుచ్చాలు అందచేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ అమరావతిపై న్యాయస్థానాల్లో వున్న చిక్కులను తొలగించి న్యాయం చేస్తామన్నారు. అధికారులతో చర్చించి పనులు స్టేటస్ తెలుసుకొని ప్రారంభిస్తామన్నారు. టాప్-5 రాజధానుల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామని చెప్పారు. కార్యక్రమంలో నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి , పలువురు టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను తప్పక నెరవేరుస్తాం

- రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి
- బ్రహ్మరథం పట్టిన జిల్లా ప్రజానీకం
- అడుగడుగునా పూలవర్షం
- గజమాలలతో ఘన సత్కారం
- అంబేద్కర్, ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు ఘన నివాళులు

**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 16)**

ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు రాష్ట్రాన్ని, జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ, సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఇప్పటికే ఈ దిశగా ఐదు ప్రాధాన్య అంశాలపై ముఖ్యమంత్రి సంతకం చేశారని ఆయన గుర్తు చేశారు. మంత్రి హొదాలో తొలిసారి ఆదివారం జిల్లాకు వచ్చిన ఆయన తన నియోజకవర్గ పరిధిలోని టంగుటూరు మండల పరిధిలోని ఉన్న వల్లూరమ్మ తల్లి దేవాలయములో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, తమ ప్రభుత్వం ఏర్పడిన ఈ కొన్ని రోజుల్లోనే మార్పు స్పష్టంగా తెచ్చామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై త్వరలోనే శ్వేత పత్రం విడుదల చేస్తామని చెప్పారు. త్వరలోనే పలు కీలక బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెడతామని మంత్రి తెలిపారు. జిల్లాను కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి (తరువాయి 4లో...)





# కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ఎవరినీ వదలను



వారి పొలాలను వారికి అప్పగిస్తానన్నారు. 2019లో మన పతనానికి మనమే కారణమయ్యం. చిన్న, చిన్న తప్పులను పెద్దవిగా చేసుకొని మనలో మనమే సమస్యను పెంచుకున్నామన్నారు. 2024 ఎన్నికల ఫలితాల వచ్చేంత వరకు అనుక్షణం టెన్షన్ పడ్డామన్నారు. ఈవీఎంలు తెరిస్తే కాని అర్థం కాలా ప్రజలు మనకే పట్టంకడతారని అని కందుల అన్నారు. 365 రోజుల్లో 300 రోజులు ప్రజలకు అందుబాటులో ఉండి పని చేసి టాప్ టెన్‌లో నేను ఒకడిని అని కందుల అన్నారు. ప్రభుత్వం మనదే ఉంది... ఎమ్మెల్యేగా మీ మనిషిగా నేనున్నా.... అవకాశాన్ని ఉపయోగించుకుందామని ఎమ్మెల్యే కందుల తెలిపారు. ప్రజలకు ఎన్నో వరాలు ఇచ్చాం వాటిని నిలబెట్టుకోవడానికి సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ప్రమాణస్వీకారం తరువాత పనులు మొదలుపెడదాం. కొద్దిగా ఓపిక పట్టండని ఎమ్మెల్యే కందుల నాయకులకు సూచించారు. ఈ





కార్యక్రమంలో పొదిలి, కొనకనమిట్ల మండల పార్టీల అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, మూరబోయిన బాబురావు యాదవ్, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, ఫుడ్ కార్పొరేషన్ మాజీ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, తెలుగు యువత మండలాధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం భాష, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ ఇమాంసా, కొనకనమిట్ల మండలపార్టీ మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొండపి గడ్డ...మంత్రి స్వామి అడ్డా

ఎమ్మెల్యే స్వామి తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలు మెచ్చుకొని గత వారం రోజుల క్రితం రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరు కూడా ఊహించని రీతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి పేరు నూతనంగా మంత్రివర్గంలో స్థానం కల్పించారు.



**పార్టీ నాయకుల్లో సంబరాలు**

ఒక్కసారిగా స్వామికి మంత్రి పదవి వచ్చింది అని ప్రచారం చేయడంతో అందరి నాయకులకు మైండ్ బ్లాక్ అయింది. అధికార పార్టీ తెలుగుదేశం పార్టీ నేతల్లో, రాష్ట్ర ప్రజానీకం డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ పార్టీ నాయకుల్లో సంబరాలు ప్రారంభమయ్యాయి.

**చెక్కు చెదరని పార్టీ క్యాడర్**

తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లోని పార్టీ క్యాడర్ చెక్కుచెదనీయకుండా ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆపద వచ్చినా నేను ఉన్నానంటూ వారికి భరోసా కల్పించారు ఎమ్మెల్యే స్వామి. తన వంతు సహాయ, సహకారాలు అందిస్తూ మంత్రి స్వామి కార్యకర్తలను అక్కున చేర్చుకుని పార్టీ సిద్ధాంతాలకి కట్టుబడి నాయకుల్ని ఒకటిగా చేసి ఎలాంటి విభేదాలు పార్టీలో లేకుండా ఒకే పడవ మీద నడిపించారు మంత్రి స్వామి.

**అలుపెరుగని పోరాటం**

పార్టీ విజయానికి గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అలుపెరగని పోరాటం చేసి క్రమశిక్షణ నియమ, నిబంధనలతో వరుసగా మూడుసార్లు అన్ని వర్గాల ప్రజల సహాయ, సహకారాలతో కొండపి కోటపై తెలుగుదేశం పార్టీ జెండా ముచ్చటగా మూడుసార్లు గెలుపు జెండా ఎగరవేయటమే గాక హ్యాట్రిక్ దిశగా విజయం సాధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఈ స్థానం సీటు బహుమానంగా ఇచ్చి చంద్రబాబు హృదయంలో మంత్రి స్వామి చెరగని ముద్ర వేయించుకున్నాడు.

సాంఘిక సంక్షేమ, సచివాలయం,

**వాలంటరీ శాఖలు కేటాయింపు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎట్టకేలకు మంత్రివర్గంలో స్థానం కల్పించి ఎమ్మెల్యే స్వామికి సాంఘిక, సంక్షేమ సచివాలయం, వాలంటరీ శాఖలు కేటాయించి మంత్రి స్వామికి చంద్రబాబు నాయుడు బహుమానంగా కేటాయించారు. మంత్రి స్వామికి ఈ పదవి రావడంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**నమ్మకద్రోహమే వైసీపీని నట్టేట ముంచిందా?**

ఇక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే జూపూడి ప్రభాకర్‌రావు, మాదాసి వెంకయ్య, ఆదిమూలపు సురేష్ ఈ ముగ్గురు నేతలను నియోజకవర్గ ప్రథమ స్థాయి నేతలు నమ్మించి నట్టేట ముంచి పాతాళ లోకానికి తొక్కటమే గాక వారి రాజకీయ జీవితంలో గుర్తుండిపోయే విధంగా చుక్కలు చూపించిన కొండపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రథమ స్థాయి నేతల హవా ఏ విధంగా ఉందంటే సాక్షాత్తు బహుశా ఇట్టే అర్థమవుతుంది. నమ్మకద్రోహంతో నట్టేట ముంచిన జీవితములో కోలుకోలేని విధంగా రాజకీయపరంగా ఉన్నది పోయే.... ఉంచుకున్నదీ పోయే అన్నట్లుగా ఉంది ఇక్కడ రాజకీయ పరిస్థితి. ఇక కొండపి నియోజకవర్గంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాసనసభకు పోటీ చేయాలన్న ఏ వ్యక్తి వచ్చినా ఈ నియోజకవర్గ వైసిపి నేతల పలువురు కచ్చితంగా ఆ పార్టీ నాయకుడిని ఓడించి తీరుతారని సాక్షాత్తు వైసిపి పార్టీ కార్యకర్తలే చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ కొండపి గడ్డపై మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి రాజకీయ విషయంలో ఎంతటి వారు అయినా సరే ఇక్కడ ఆయన ముందు బలాదూరే అని నియోజకవర్గ ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారు.

## డ్రైఫ్రూట్స్‌తో మంత్రి నారాయణకు సత్కారం



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 16)**

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు భావనాసి సురేష్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణను డ్రై ఫ్రూట్స్ మాలతో సత్కరించి ఆయనకి ఘనమైన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాని శెట్టి సుబ్బారావు, కాని శెట్టి రాము, పడమాల రమేష్, జలదు మురళి, చుండూరు సుదర్శనం, ఆదూరి శ్రీరాములు, శేషగిరి కాశయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, చిన్న వెంగయ్య, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొని మంత్రి నారాయణకు ఘనమైన సన్మానం చేశారు.

## ముస్లిం సోదర, సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

### విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జూన్ 16)**

రాష్ట్రంలోని ముస్లీం సోదరులకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లీంలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటారన్నారు. భక్తి భావం,కరుణ,సహనాన్ని బక్రీద్ చాటి చెబుతుందని, త్యాగానికి ప్రతీకగా ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారని, మహ్మద్ ప్రవక్త బోధనలు, విధానాలు అందరికీ అనుసరణీయమని తెలిపారు. బక్రీద్ దేవుని పట్ల సంపూర్ణ భక్తి భావం,పేదల పట్ల సాయం, ఇతరుల పట్ల సోదర భావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.అల్లాహ్ దయతో రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్య, సుఖ శాంతులతో జీవించాలని, అందరికీ ఆ అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి ఆనంను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్, ఎస్పీ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 16)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా నెల్లూరు నగరానికి విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి పలువురు ప్రముఖులు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఆదివారం ఉదయం నెల్లూరు నగరంలోని సంతపేటలోని మంత్రి నివాసంలో జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్, ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## పైసా వసూల్..!

సబ్ రిజిస్ట్రార్లే తమకు అనుకూలమైన కొందరు రైటర్ల ద్వారా ఈ తరహా దందా సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రెండేళ్ల కిందట పబ్లిక్ డేటా ఎంట్రీ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానం అమలు చేసింది. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో ఈ విధానం అమలు కాకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికీ పాత పద్ధతిలోనే డాక్యుమెంట్ రైటర్ల ద్వారానే ఎక్కువ శాతం రిజిస్ట్రేషన్లు సాగుతుండటం చూస్తే ఏస్థాయిలో క్రయ, విక్రయదారులను దోపిడీ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ఉన్నతధికారులు స్పందించి ఇక్కడ జరుగుతున్న దోపిడీని అరికట్టాలని నియోజకవర్గ ప్రజానీకం కోరుతున్నారు.

# ఎన్నికల హామీలను తప్పక నెరవేరుస్తాం













పథంలో నడుపుతామని మంత్రి చెప్పారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని, సంగమేశ్వరం, గుండ్లకమ్మ, ఇతర ప్రాజెక్టులకు కూడా ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ఇసుక అక్రమాలకు అడ్డుకట్ట వేసి జిల్లా ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలోని పాఠశాలలను తిరిగి తెరిపిస్తామని, ఇప్పటికే సింగరాయకొండ మండలంలోని సోమరాజు పల్లిలో ఉన్న పాఠశాలను పునఃప్రారంభింపచేశామని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాలకు విద్య పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలనేది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. తొలుత మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చిలకలూరిపేట మండలం బొప్పూడి గ్రామంలోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు వేద ఆశీర్వచనం చేసి ప్రసన్నాంజనేయస్వామి వారి చిత్ర పటాన్ని మంత్రికి అందించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు ఆనందోత్సాహాలతో మంత్రికి స్వాగతం పలికి గజమాలతో సన్మానించి అభిమానం చాటుకున్నారు. అనంతరం మంత్రి కన్వాయి బయలుదేరగా గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్ వద్ద, ఒంగోలు నగరంలోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ సెంటరు, మంగమ్మ కాలేజి సెంటర్, ముంగమూరు రోడ్డు సెంటర్ల వద్ద అభిమానులు, కార్యకర్తలు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పై పూల వర్షం కురిపిస్తూ గజమాలతో స్వాగతం పలికారు. తదుపరి టంగుటూరు మండలం వల్లూరమ్మ దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి సురారెడ్డిపాలెం వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తూర్పునాయుడుపాలెం వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మాజీ



ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఆంజనేయస్వామి వారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తూర్పు నాయుడుపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసన మండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఒంగోలు, ఎస్ఎన్ పాడు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, చీరాల, పర్చూరు, కందుకూరు నియోజకవర్గా ల ఎమ్మెల్యేలు దామచర్ల జనార్థన్‌రావు, బిఎన్ విజయ్‌కుమార్, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎం ఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, ఇంటూరి నాగేశ్వరరావు,దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబు, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలకు చెందిన ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బక్రీద్ పర్వదినాన్ని సుఖ, శాంతులతో జరుపుకోవాలి




## అడిషనల్ ఎస్పీ కె నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)
జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వెరవకుండా, దేవునిపై విశ్వాసాన్ని కలిగి సన్మార్గంలో జీవనం సాగించాలనే గొప్ప సందేశాన్ని మానవాళికి చూపుతూ, తమకు కలిగిన దాంట్లో నుండి ఇతరులకు పంచిపెట్టే దాతృత స్ఫూర్తిని కలిగిస్తూ త్యాగానికి, సత్యానికి ప్రతీకగా నిల్చే బక్రీద్ పండగను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ సూచించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ వేడుకలు, కార్యక్రమాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ముందస్తు భద్రత చర్యల్లో అన్ని మత పెద్దలతో, శాంతి కమిటీ సభ్యులతో పోలీసు అధికారులు సమావేశం నిర్వహించి ప్రార్థనలు, ఇతర కార్యక్రమాలు సమయములలో ఎలాంటి సంఘటనలు, సమస్యలు లేకుండా సుఖ శాంతులతో జరుపుకోవాలని పోలీసులు సూచిస్తూ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో గోవధ నిషేధ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు, గోవుల అక్రమ తరలింపును అడ్డుకునేందుకు జిల్లాలో 18 చెక్ పోస్టులు, మండల కేంద్రాల్లో మొబైల్ టీమ్స్‌ను ఏర్పాటు చేయటం జరిగింది. అక్రమ రవాణాకు గురైన గోవులకు షెల్టర్‌కు చర్యలు తీసుకోమని, రెవిన్యూ,యానిమల్ డిపార్ట్మెంట్ వారిని కోరారు. అదేవిధంగా షెల్టర్ ప్రదేశాలలో 24 గంటలు వెటర్నరీ డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఎవరైనా అక్రమంగా గోవులను తరలించినా, గోవధకు పాల్పడినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ హెచ్చరించారు. ప్రభుత్వం గోవధను నిషేధించిందని, గో సంరక్షణ చట్టం ప్రకారము గోవులను వధించడం చట్టరీత్య నేరమన్నారు. గోవులను ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశంకు తరలిస్తున్న సందర్భాలలో తగిన పత్రాలను ఉంచుకోవాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు, మత సంఘర్షణలు తలెత్తేలా ఎవ్వరు ప్రవర్తించకూడదు, ప్రేరేపించరాదు. సోషల్ మీడియాలో మత విద్వేషాలు, సంఘర్షణలు రేకెత్తించే పోస్టులు పెట్టరాదు, షేర్ చేయరాదన్నారు. మత ఘర్షణలను ప్రేరేపించే పుకార్లను నమ్మవద్దు, అపోహలు, వదంతులను నమ్మి చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయరాదన్నారు. అందరు మతసామరస్య భావనతో శాంతియుతంగా మెలగాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఏదైనా చట్ట వ్యతిరేక, అసాంఘిక, అనైతిక కార్యక్రమాలు జరుగుతుంటే వెంటనే డయల్ 112, 100 లేదా పోలీస్ వాట్సప్ నెంబర్ 91211 02266కు తెలియజేయాలన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.

## మాగుంట వెంకటనారాయణరెడ్డి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 16)
నెల్లూరు రూరల్‌లోని సరస్వతి నగర్ నివాసంలో ప్రముఖ కాంట్రాక్టర్ మాగుంట వెంకటనారాయణ రెడ్డి ఇంటికి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆత్మీయ పలకరింపులో భాగంగా ఆదివారం వెళ్లారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యేను వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటనారాయణరెడ్డి తనయుడు మాగుంట శరత్ చంద్రరెడ్డి పాల్గొన్నారు.

## ముస్లిం సోదర, సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)
జిల్లాలోని ముస్లిం సోదర, సోదరీమణులకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటారన్నారు. భక్తి భావం, కరుణ, సహనాన్ని బక్రీద్ చాటి చెబుతుందని అన్నారు. త్యాగానికి ప్రతీకగా ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారని, మహ్మద్ ప్రవక్త బోధనలు, విధానాలు అందరికీ అనుసరణీయమని దామచర్ల తెలిపారు. బక్రీద్ దేవుని పట్ల సంపూర్ణ భక్తి భావం,పేదల పట్ల సాయం, ఇతరుల పట్ల సోదర భావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. అల్లాహ్ దయతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ శాంతులతో జీవించాలని, అందరికీ ఆ అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీ మణులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## అల్లాహ్ ఆశీస్సులు మెండుగా ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 16)
ప్రజలపై అల్లహ్ ఆశీస్సులు మెండుగా ఉండాలని, సోమవారం జరిగే బక్రీద్ పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటన ద్వారా బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని, అప్పుడే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనవచ్చునని త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ ను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. తమకు ఉన్న దాంట్లోనే ఇతరులకు కొంచెం పంచిపెట్టే దాతృత్వ స్ఫూర్తిని బక్రీద్ కలుగచేస్తుందన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

### శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కుందూరు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 16)
త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తోందని గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం, ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరచుకోవాలని ఆయన కోరారు. దేవుడి దయతో గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యాలు, సుఖ శాంతులుతో జీవించాలని, ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## యాదవ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)
జై శ్రీ కృష్ణ బీసీ సమితి ద్వారా ఈ ఏడాది ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 56 మండలాలకు చెందిన ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల్లో పాసై 500 అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన యాదవ విద్యార్థులకు, సీబీఎస్ఈ సిలబస్‌లో పాసైన జిల్లా మొత్తం మీద ముగ్గురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించి వారిని మంచి మార్గంలో పయనించడానికి దోహద పడాలని ఉద్దేశంతో మేము ఈ సంస్థను ప్రారంభించామన్నారు. గవర్నమెంట్ స్కూళ్లలో, ప్రైవేట్ స్కూళ్లలో చదివి 500 అంతకంటే ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థులు మే నెల 31వ తేదీ చివరి తేదీలోగా మా సంస్థకు విన్నవించుకోవాలని పత్రికల మూలంగానూ, సోషల్ మీడియా మూలంగానూ మేము తెలిపామన్నారు. నిర్ణీత గడువు లోపు విన్నపాలు పంపిన వారి వివరాలు సేకరించి ప్రతి మండలంలో ప్రైవేటు పాఠశాలలలో చదివిన వారు ముగ్గురికి, ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ముగ్గురుకి చొప్పున మొదటి బహుమతి రూ. 3000, రెండో బహుమతి రూ.2000, మూడో బహుమతి రూ.1000ల చొప్పున జూన్ నెల 23వ తేదీ ఆదివారం రోజు ఒంగోలు పట్టణంలో ప్రకాశం భవన్‌కు ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నగదు బహుమతులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. జై శ్రీకృష్ణ బీసీ సమితి వ్యవస్థాపకులు ద్రావిడ దేశం కృష్ణారావు నేతృత్వంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ యాదవ్ అధ్యక్షత వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మొదటి మహిళ పద్మశ్రీ సంతోష్ యాదవ్, పి. కృష్ణయ్య ఐఏఎస్ (రిటైర్డు), బి .రమణ కుమార్ ఐపీఎస్ ( రిటైర్డ్) ,ఇన్కమ్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ గోసు రమేష్ ఐఆర్ఎస్ పాల్గొంటున్నారు. మేకల హరికృష్ణచే విద్యార్థులకు క్యారియర్ గైడెన్స్ ప్రోగ్రాం ఇవ్వబోతున్న ఈ కార్యక్రమంలో కుమారి పెగడ లావణ్య లహరి సావిత్రిబాయి పూలే ఏకపాత్రాభినయం చేయబోతున్నారు. మా సంస్థలో కార్యవర్గ సభ్యులైన, సుదీర్ఘ అనుభవం ఉన్న నిష్ణాతులు అయిన ఉపాధ్యాయుల ద్వారా ప్రతిభ గల విద్యార్థులను సెలెక్ట్ చేశారు. సెలెక్ట్ అయిన విద్యార్థులకు మా సంస్థ ద్వారా ఆహ్వాన పత్రిక అందజేయడం జరుగుతుంది. కావున జూన్ నెల 23 వ తేదీన సెలెక్ట్ అయిన విద్యార్థులందరూ ఉదయం ఎనిమిదిన్నర గంటలకు వేదిక దగ్గర తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరారు. ద్రావిడ దేశం కృష్ణారావు, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ యాదవ్, అడకా స్వాములు సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు.

## జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సభను జయప్రదం చేయాలి


### ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు తొరటి ఆనంద మాదిగ పిలుపు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 16)
కనిగిరిలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రకాశం జిల్లా అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎం ఈ ఎఫ్ఎంఎస్ పి అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 30వ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ కేంద్రంగా జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతు లక్షల సంఖ్యలో జరుపుటకు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి రాజు మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు తొరటి ఆనంద్ మాదిగ, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కత్తి ఐజక్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వరంగల్ లో జరుగు మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేసేందుకు జిల్లా స్థాయిలో నియోజకవర్గం స్థాయిలో మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ పి ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాలు అన్ని నిర్మాణం చేసుకుంటూ ముందుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిమూలపు ప్రకాష్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు వర్ల దేవదాస్ మాదిగ, సీనియర్ నాయకులు గోచిపాతల రవికుమార్ మాదిగ జిల్లా జర్నలిస్టు ఫారం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ పందిటి కాశీరావు మాదిగ, పూనూరి క్రిష్టాపర్ మాదిగ రావినూతల కోటయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ తొలితరం సీనియర్ నాయకులు కొడవటికంటి ప్రభుదాస్ మాదిగ,నెహెమ్యా, సీనియర్ జర్నలిస్ట్ రావినూతల కొండయ్య మాదిగ,నేలపాటి యోహాను మాదిగ, రమేష్ మాదిగ, వెలిగండ్ల మండల అధ్యక్షుడు జేపీ రాజు మాదిగ,నాని మదిగ, పిసిపల్లి మండల అధ్యక్షులు నందిపాటి సుధీర్ మాదిగ, గంగవరపు రోజెస్ మాదిగ, గూడూరి శేఖర్ మాదిగ, జుట్టుకే రామయ్య మాదిగ, కుమ్మరికుంట రాజు మాదిగ, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ జరుపుకోవాలి

### శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 16)
ఇస్లాం ధర్మశాస్త్రం ప్రకారం దురాచారాలను, బడుగు, బలహీన వర్గాల అణచివేతను వ్యతిరేకించి ధర్మ సంస్థాపన కోసం , పేదల ఉద్ధరణకు యుగపురుషుడు అజ్రత్ ఇబ్రహీం జీవితాంతం చేసిన త్యాగాలకు ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకొంటారు. పేదలకు దానధర్మాలు చేయాలనే గొప్ప ధ్యేయంతో ఏర్పాటు చేసిన పండుగ బక్రీద్ పండుగ. ముస్లింలకు ముఖ్యమైన పండుగలలో రెండోవది బక్రీద్ అన్నారు. పేదలకు దానధర్మాలతో, భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను అందరు ఆనందంగా జరుపుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, నెల్లూరు జిల్లా ముస్లిం సోదరులకు, ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలను రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.

# కనుల పండువగా హనుమాన్ శోభాయాత్ర





## ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**

విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సంతపేట శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నుంచి హనుమాన్ శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ట్రాక్టర్‌పై ప్రత్యేకంగా అలంకరించిన భారీ ఆంజనేయ స్వామి విగ్రహానికి పూజలు చేసి హారతులు ఇచ్చి హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం ఈ శోభాయాత్ర ఒంగోలు నగరంలోని విధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ కన్వీనర్ దుర్గేష్, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సీతారామయ్య, విశ్వహిందూ పరిషత్తు జిల్లా ఉపాధ్యక్షుడు ఈ మని బలరాం, జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం శ్రీనివాసరావు, ప్రముఖ్ శివశంకర్, వేద పురహితులు మఠంపల్లి దక్షిణామూర్తి, యోగయ్య యాదవ్, పేముల మోజీ, తదితరులు పాల్గొన్నారు. భక్తులు, పెద్ద ఎత్తున మహిళలు, కాషాయం టోపీలు హనుమాన్ జెండాలు ధరించి హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్నారు.





# మంత్రిగా బాధ్యతలు తీసుకున్న సత్యకుమార్ యాదవ్





**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, జూన్ 16)**

ఆంధ్ర రాష్ట్ర సచివాలయంలోని ఐదవ బిల్డింగ్‌లో తన ఛాంబర్‌లో ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రిగా సత్య కుమార్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గూటూరు మురళి కన్నబాబు పాల్గొన్నారు.

# కోటంరెడ్డి సోదరులతో మంత్రి ఆనం మర్యాదపూర్వక భేటీ





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 16)**

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. నెల్లూరు మాగుంట లేఔట్ లోని ఎవరు ఎమ్మెల్యే కార్యాలయంలో ఈ మేరకు కోటంరెడ్డి సోదరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రిని సత్కరించారు.

# నేతాజీ నగర్‌లో మంత్రి ఆనం విజయోత్సవ సంబరాలు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 16)**

ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఆనం రామనారాయణరెడ్డి గెలిచిన సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో పనిచేయడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు నేతాజీ నగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేతాజీ నగర్ నివాసులు ఏటూరు వెంకటేశ్వర్లు , తంగళ్ళపల్లి కల్యాణ గుత్తి నరసయ్య వేటూరి శ్రీకాంత్ , షేక్ ఆరిఫ్ , జి.శ్రీను కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 20 వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి విచ్చేశారు. కార్యక్రమంలో పులిగొర్ల వెంకటసుబ్బయ్య, షేక్ కాజా, పీరా షేక్ షరీఫ్ , బాలకృష్ణ గౌడ్, షేక్ నాయబ్ , ఒంటేరు మల్లికార్జున్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

## నూతన కమిటీ ఎన్నిక





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 16)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి తాలూక యూనిట్ ఎన్నిక ఏకగ్రీవమైంది. స్థానిక వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో ఆదివారం ఎన్నికలు జరిగాయి. ఆ సంఘం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రక్రియలో ఎన్నికల అధికారిగా సయ్యద్ మసూద్ ఆలీ వ్యవహరించారు. కనిగిరి ఆర్ టి సి డిపోలో కండక్టర్ గా పనిచేస్తున్న ఎ.పి పి.టి.డి ఉద్యోగి మండ్రు రమేష్ బాబు కనిగిరి తాలూక యూనిట్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ శాఖలో పనిచేస్తున్న జి వి సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. కోశాధికారిగా ఎస్.టి.ఓ కార్యాలయంలో పనిచేస్తున్న పి.శ్రీనివాసులు అసోసియేట్ అధ్యక్షుడిగా గురువాజి పేట పి.ఎచ్.సి లో పనిచేస్తున్న రామకృష్ణ రెడ్డి ఆర్గనైజేషన్ కార్యదర్శిగా ఎస్.టి.ఓ లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కె.ప్రసాద్ చంద్ర, ఉపాధ్యక్షులుగా కె. ప్రసాద్ రెడ్డీ,మస్తాన్ వలి,మల్లేశ్వరి,గోపినాథ్, మల్లిఖార్జున,మున్నిసా బేగం,నారాయణ రెడ్డి,సహాయ కార్యదర్శిలుగా ఎ.రవి, ఉస్మాన్ బాష, పి. వెంకట రెడ్డి, పి.రామకృష్ణ రెడ్డి, కె.కొండయ్య,కె.చంద్ర కుమారి,ఎ.నిర్మల కుమారి ఎన్నికయ్యారు. నూతన కమిటీ ఎంపిక అనంతరం స్థానిక శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డిని అమరావతి గ్రౌండ్స్ లో గౌరవప్రదంగా కమిటీ కలవడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఉగ్ర మాట్లాడుతూ ముందుగా నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు నిస్వార్ధంతో సేవ చేసి ప్రజల మనల్ని పొందాలని తెలియజేశారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు సయ్యద్ మాసూద్ అలీ, కెపి రంగారెడ్డి, అక్బర్ బాష, ఆర్ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# ఎంఎల్ఎస్ గోడౌన్‌లు తనిఖీ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఆదేశాల మేరకు, జిల్లా జాయింట్ కలెక్టర్ సూచనల మేరకు ఆదివారం జిల్లాలోని ఎంఎల్ఎస్ గోడౌన్‌లను తనిఖీలు చేసి కందిపప్పు, చక్కెర, ఆయిల్ ప్యాకెట్‌లను కాటా వేసి తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఎంవీ సత్యనారాయణ, గంగాధర్, గోడౌన్ ఇన్చార్జి నాయాక్, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఆర్వీఎస్ కృష్ణమోహన్, ఫుడ్ ఇన్స్పెక్టర్ ఊతకొలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు

## ఎంపిటిసి సభ్యులు ఆకుపాటి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జూన్ 16)**

మండలంలోని ముస్లిం సోదర, సోదరీమణులకు పామూరు పట్టణ రెండో ప్రాదేశిక ఎంపిటిసి సభ్యులు ఆకుపాటి వెంకటేష్ ఆదివారం ఓ ప్రకటనలో బ్రకీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను ముస్లిం సోదరులు ఆనందంగా జురుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# మార్కాపురం నియోజకవర్గ ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 16)**

నియోజకవర్గంలోని ప్రతి ముస్లిం సోదరుడికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కులాలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాలని ఆ భగవంతున్ని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు. పేదలకు దాన ధర్మాలతో పాటు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను ప్రతి ఒక్క ముస్లిం కుటుంబం ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం, ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరచుకోవాలన్నారు.

# ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డిని కలిసిన మంత్రి ఆనం







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 16)**

నెల్లూరులో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వారి సతీమణి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారిని మంత్రి, మంత్రిని ఎంపి, ఎమ్మెల్యేలు శాలువాలు, పూల బొకేలు అందజేసి ఘనంగా సత్కరించుకున్నారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 16)**

మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేయనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం ప్రజల ఫిర్యాదు మేరకు 11వ వార్డులోని శ్రీ సూరాపాపరెడ్డి నగర్‌ను సందర్శించి అక్కడ ప్రజలతో మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యల గురించి అడిగి విచారించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గతంలో నీరు అందుబాటులో లేక ట్యాంకర్లపైనే ఆధారపడి ఉండేవారు అలా కాక ఒక ప్రత్యేకమైన బోరు ఏర్పాటు చేసి ఆ బోరు ద్వారా ముఖ్య వీధులకు నీరు అందిస్తున్నామన్నారు. త్వరలో మిగిలిన చిన్నచిన్న విధులకు కూడా నీరు అందించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. అలాగే విధి దీపాలు ఒక వారంలోపు అన్ని స్తంభాలకు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పటికీ రెండు లేదా మూడుసార్లు చెట్లపొదలను తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశామన్నారు. ఈ మధ్య కురిసిన వర్షాల వలన చెట్లు మరలా పెరిగాయని వాటిని త్వరలో తొలగించి పారిశుధ్యం మెరుగుపడే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వార్డుల్లో సమస్యలు తమ దృష్టికి తీసుకుని వస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బెంజిమెన్, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 16)**

పొదిలి పట్టణంలోని పిచ్చిరెడ్డి తోట సమీపంలో పొదిలి మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆదివారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. తొలుత వాటర్ ప్లాంట్ అధినేత మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి పార్టీ విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం బాష, మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ ఇమాంసా, జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ మాజీ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, తానికొండ వెంకట్రావు, మీగడ ఈశ్వర్‌రెడ్డి, జనసేన కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి నాగరాజు, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూదాటి నిమిష శ్రీ సాయి, శివిని యోచితకు అభినందనలు







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 16)**

పొదిలి పట్టణానికి చెందిన బుదాటి శ్రీధర్, దివ్య కుమార్తె నిమిష శ్రీ సాయి ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో 99% మార్కులు సాధించిన సందర్భంగా, దాసరి గురుస్వామి మనవరాలు ఒంగోలు పట్టణానికి చెందిన శివిని యోచిత పదవ తరగతిలో 98 శాతం మార్పులు సాధించిన సందర్భంగా యోచిత యొక్క తల్లి రాధమ్మని ఆదివారం నాడు నెల్లూరు పట్టణంలోని దేవిశెట్టి స్వాములు కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ గ్రోసు గోపాలయ్య మెమోరియల్ గోల్డ్ మెడల్ తో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గ్రోసు సుబ్బారావు, బొర్రా మధుసూదన్ రావు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ నరవ అనంతం గారి చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. వీరికి బంగారు పతకంతో పాటు 5000 రూపాయల నగదు బహుమతి, సర్టిఫికెట్, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా పొదిలి యూనిట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిట్టెం శెట్టి వెంకట కృష్ణారావు, దాసరి గురుస్వామి ఉపాధ్యక్షులు వరికుంట్ల వెంకటేశ్వర్లు (సరైనోడు) కోశాధికారి ఏరువ వెంకట్రామయ్య,యూత్ కన్వీనర్ అనూష,చిట్టెంశెట్టి పెద్ద సుబ్బారావు, బట్టు రామారావు, బట్టు పిచ్చయ్య దుడ్డు హరిప్రసాద్ శంకర్ వాసు, నలబోలు శివ,గిరి, ఆళ్ల చెరువు విక్రమార్క్,మోహన్ రావు,చిట్టెంశెట్టి శ్రీనివాసులు, శివయ్య ప్రభాకర్, రామారావు, సత్య నారాయణ, బంకు వెంకటేశ్వర్లు మరియు పొదిలి యూనిట్ కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివప్రసాద్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు చిట్టెం శెట్టి శ్రీనివాసులు, గుంటిక కృష్ణ, పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**

నగరంలోని పలు కార్యక్రమాలలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని 8వ డివిజన్ నందు డివిజన్ అధ్యక్షులు బైరపనేని తిరుపతిరావు తలనీలాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలో గుంటూరు రోడ్డు గుప్తాస్ కాంప్లెక్స్ నందు ఓజాస్ రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్.జి పాడు మండలం చేకూరపాడు, పోతవరం గ్రామాల నందు టీడీపీ ప్రభుత్వం వచ్చిన సందర్భంగా టీడీపీ నాయకులు తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న వారికి సంఘీభావ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంతనూతలపాడు మండలం లింగంగుంట గ్రామంలో గంగమ్మ తల్లి కొలుపులు సందర్భంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని రంగా భవన్ నందు సబ్బవరపు మూర్తి కుమార్తె ఓణిల వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.



# రూరల్‌లో ఆగి ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

## టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నగర మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 16)**

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్, ఇరుకలపరమేశ్వరి నగర్‌లో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నగర మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ పాల్గొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులుగా మూడోసారి 35వేల భారీ మెజారిటీతో గెలిపించిన రూరల్ నియోజకవర్గ ప్రజలకు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అంకితభావంతో, బాధ్యతతో శక్తివంచనలేకుండా పూర్తిచేసేందుకు కృషిచేస్తామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆగి ఉన్న అభివృద్ధి పనులను రాబోవు రోజుల్లో పూర్తిచేస్తామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గెలుపుకు కృషిచేసిన 41వ డివిజన్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. నిత్యం ప్రజల సమస్యలను పరిష్కరించే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ అన్నారు. 41వ డివిజన్లో స్థానిక సమస్యలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఈశ్వర్, పూల సుబ్రహ్మణ్యం, కే.సి. రామకృష్ణ, ఉచ్చురు సురేష్, రామకృష్ణ, వీరాచారి, సుతారం సురేష్, కొండిశెట్టి సతీష్, వెంకటేశ్వర్లు ఆచారి, మందా పెద్దబాబు, వేణు, ఆదోని వెంకటేశ్వర్లు, శివా, బాలాజీ రెడ్డి, గౌసియా, విజయలక్ష్మి, స్వప్న, షేక్ నూరి తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ తూమాటి

**(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 16)**



కష్టపడి సంపాధించిన సొమ్ముతో ఎలాంటి స్వార్థపూరిత ఆలోచనలు లేకుండా, రాగద్వేషాలను వదిలేసి దానధర్మాలు చేయుట ద్వారా మానవత్వం వ్యాప్తి చేయాలన్నదే బక్రీద్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అన్నారు. అటువంటి బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ ఎమ్మెల్సీ తూమాటి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# నవ్యాతినవ్యంగా..రమ్యాతిరమ్యంగా శ్రీగిరి బ్రహ్మోత్సవాలు

## శాస్త్రోక్తంగా ధ్వజారోహణం
## అలరించిన శ్రీ ఆండాళ్ కూచిపూడి నృత్య రూపకం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్త జన నయన మనోహరంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల రెండో రోజైన ఆదివారం ఉదయం రక్షా బంధనం, భేరీపూజ, ధ్వజారోహణం, శ్రీవారి ఉత్సవమూర్తులకు విశేష స్నపన తిరుమంజనం పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగాయి. సాయంత్రం రక్షా బంధనం, కుంభ పూజ, బలి హోమం, శ్రీగిరి ఆలయ అర్చకులు వేదపండితులచే శ్రీవారికి సహస్ర నామార్చన జరిగాయి. ఆలయ అర్చకులు వేదపండితులు శ్రీవారికి శేష వాహన సేవను నిర్వహించారు. శేష వాహనంపై శ్రీదేవీ భూదేవీ సమేతుడైన



శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని భక్తులు నేత్ర పర్వంగా దర్శించి తన్మయత్వంతో గోవింద నామ స్మరణ చేస్తూ భక్త్యంజలులు సమర్పించారు.

**అలరించిన శ్రీ ఆండాళ్ కూచిపూడి నృత్య రూపకం :**
విష్ణుచిత్తుని కుమార్తె యైన గోదాదేవి అమలిన నిష్కల్మష ప్రణయ పరిణయ గాథను భక్తి మార్గ విశిష్టతను రింద శరణ్య కూచిపూడి డ్యాన్స్ అకాడమీ (హైదరాబాద్) కళాకారులు నృత్య రూపకం ద్వారా చక్కగా ఆవిష్కరించి ప్రేక్షకుల కరతాళ ధ్వనులకు అభినందనలకు పాత్రులయ్యారు. భగవంతుని చేరుకునేందుకు భక్తి మార్గం ఒక్కటే శరణ్యమని గోదా దేవి ఋజువు చేసి దివ్య పాశుర గానంతో శ్రీరంగ నాథుని మెప్పించి ఆయననే భర్తగా వరించి శ్రీరంగ నాథునిలో లీనమైన దివ్య చరితను శ్రీ ఆండాళ్ కూచిపూడి నృత్య రూపకం అద్భుతంగా చాటి చెప్పింది. ఆండాళ్ (గోదాదేవి) గా అలేఖ్య, శ్రీరంగ నాథునిగా అనన్య, విష్ణుచిత్తునిగా సహస్ర , రాజుగా హారిణి, బాల గోదగా తేజస్వి, గరుత్మంతుడుగా ఆలూరు శ్రీనిధి, చెలికత్తెలుగా సిరి, సంయుక్త, శ్రీనిధి తమ తమ పాత్రలకు చక్కటి రస భావప్రకటన చేసారు. శ్రీ ఆండాళ్ కూచిపూడి నృత్య రూపక ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులను, సంస్థ



వ్యవస్థాపకులు డాక్టర్ యశోదా ఠాకూర్‌ను శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్యనిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారిలతో పాటు ఆలూరు జై శంకర్ ఘనంగా సత్కరించారు.

**17వ తేదీ కార్యక్రమాల వివరాలు :**
శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజైన సోమవారం పలు విశేష కార్యక్రమాలు జరుగనున్నాయి. ఉదయం 8 గంటలకు యాగశాల పూజలు, విశేష స్నపన తిరుమంజనం జరుగుతాయి. సాయంత్రం 5 గంటలకు పన్నీరు పుష్పాలతో శ్రీవారికి సహస్ర నామార్చన, 6.30గంటలకు ఊంజల సేవ సందర్భంగా శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వీవీఎస్ వినోద్ కుమార్ చే భక్తి సంకీర్తనల ఆలాపన, రాత్రి 9 గంటలకు శ్రీవారి ఏకంగా సేవ కార్యక్రమాలు జరుగుతాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# మంత్రి ఆనంను కలిసిన ఎమ్మెల్యే కురగొండ్ల



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 16)**
రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరు సంతపేటలోని మంత్రి నివాసంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురగొండ్ల రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**
రూడ్ సెట్ సంస్థలో ఈ జూన్ నెల 24వ తేదీ నుంచి టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ప్రారంభమగునని సంస్థ డైరెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ శిక్షణకు ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలు అర్హులుగా పేర్కొన్నారు. అలాగే 18 –45 సంవత్సరాలు కలిగి ఉండి రేషన్ కార్డు , ఆధార్ కార్డు కలిగి ఉండవలెనన్నారు. ఈ శిక్షణ కాలంలో శిక్షణతో పాటు భోజనం వసతి సౌకర్యాలు ఉచితంగా కల్పించబడునని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9573363141 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

# కనిగిరి బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు ధూళిపాళ్లకు సన్మానం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 16)**
అమెరికా పర్యటనకు వెళుతున్న కనిగిరి బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు ధూళిపాళ్ల వీరభద్రరావుని బ్రాహ్మణ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో రామచంద్రుని మాల్యాద్రి, ధూళిపాళ్ల మల్లికార్జునరావు, సంగరాజు సాయి మనోజ్, సింగంపల్లి రాంప్రసాద్, సాధు చలపతిరావు, చక్కిలం మురళీకృష్ణ, చీమలమర్రి సాంబశివ ప్రసాద్, చీమలమర్రి సుబ్రహ్మణ్యం, పాజెర్ల రవి గట్టుపల్లి సుధాకర్, గట్టుపల్లి రాము, రామచంద్రుని కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పర్వదినాన్ని సుఖ శాంతులతో జరుపుకోవాలి

## పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రామా నాయక్, ఎస్ఐ ఎం సైదు బాబు

**(షణ్ముఖ వెలుగు, పామూరు, జూన్ 16)**
జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వెరవకుండా, దేవునిపై విశ్వాసాన్ని కలిగి సన్మార్గంలో జీవనం సాగించాలనే గొప్ప సందేశాన్ని మానవాళికి చూపుతూ, తమకు కలిగిన దాంట్లో నుంచి ఇతరులకు పంచిపెట్టే దాతృత స్ఫూర్తిని కలిగిస్తూ త్యాగానికి, సత్యానికి ప్రతీకగా నిల్చే బక్రీద్ పండగను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ వేడుకలు, కార్యక్రమాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడమైనదని, ముందస్తు భద్రత చర్యల్లో అన్ని మత పెద్దలతో, శాంతి కమిటీ సభ్యులతో పోలీసు అధికారులు సమావేశం నిర్వహించి ప్రార్థనలు , ఇతర కార్యక్రమాలు సమయంలో ఎలాంటి సంఘటనలు, సమస్యలు లేకుండా సుఖ,శాంతులతో జరుపుకోవాలని పోలీసులు సూచిస్తూ విజ్ఞప్తి చేశారు.

**గోవధ నిషేధ చట్టం అమలు**
జిల్లాలో గోవధ నిషేధ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు, గోవుల అక్రమ తరలింపును అడ్డుకునేందుకు జిల్లాలో 18 చెక్ పోస్టులు , మండల కేంద్రాల్లో మొబైల్ టీమ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అక్రమ రవాణాకు గురైన గోవులకు షెల్టర్‌కు చర్యలు తీసుకోమని, రెవెన్యూ, యానిమల్ డిపార్ట్మెంట్ వారిని కోరారు. అదేవిధంగా షెల్టర్ ప్రదేశాలలో 24 గంటలు వెటర్నరీ డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఎవరైనా అక్రమంగా గోవులను తరలించినా, గోవధకు పాల్పడినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ప్రభుత్వం గోవధను నిషేధించిందని, గో సంరక్షణ చట్టం




ప్రకారము గోవులను వధించడం చట్టరీత్య నేరమన్నారు. గోవులను ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశంకు తరలిస్తున్న సందర్భాలలో తగిన పత్రాలు ఉంచుకోవాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు, మత సంఘర్షణలు తలెత్తేలా ఎవ్వరు ప్రవర్తించకూడదు, ప్రేరేపించరాదన్నారు. సోషల్ మీడియాలో మత విద్వేషాలు, సంఘర్షణలు రేకెత్తించే పోస్టులు పెట్టరాదు, షేర్ చేయరాదన్నారు. మత ఘర్షణలను ప్రేరేపించే పుకార్లను నమ్మవద్దు, అపోహలు, వదంతులను నమ్మి చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయరాదన్నారు. అందరు మతసామరస్య భావనతో శాంతియుతంగా మెలగాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఏదైనా చట్ట వ్యతిరేక, అసాంఘిక, అనైతిక కార్యక్రమాలు జరుగుతుంటే వెంటనే డయల్ 112, 100 లేదా పోలీస్ వాట్సప్ నెంబర్ 9121102266కు తెలియజేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com